ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305



తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
మంగళవారం 26 మార్చి 2024 పేజీలు 8

## బెల్టు షాపు పై పోలీసుల దాడి

**రుద్రూర్, మార్చ్ 25 (ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండల కేంద్రంలోని అంబం (ఆర్) X రోడ్ దగ్గర గల గంగాధర్ హెూటల్ లో సోమవారం రుద్రూర్ ఎస్సై అప్పారావు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సుమారు 2277/- విలువ గల మద్యం సీసాలను స్వాధీన పరచుకొని హెూటల్ యజమాని గంగాధర్ పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు చేపడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## బోధన్ లో ఘనంగా హెూలీ సంబరాలు

**బోధన్ మార్చ్ 25 (ప్రజా జ్యోతి) :**
హెూలీ పండుగను పురస్కరించుకొని బోధన్ కేంద్రంలొ సోమవారం హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ హెూలీ సంబరాల్లో వయస్సుతో సంబందం లెకుండ చిన్నపెద్దా అనే తెడ లెకుండ అందరు ఉత్సహంతొ పండుగాను జరుపుకున్నరు ఒక్కరి పై ఒక్కరు రంగులు చల్లుకుంటూ హెూలీ సంబరాలు నిర్వహించుకున్నారు.



# జహిరా "బాద్‌షా" ఏవరో..?







- తప్పని త్రిముఖ పోరు
- గత ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బిఆర్ఎస్‌దే హవా
- బిబి పాటిల్ రాకతో బిజెపిలో దూకుడు
- గత పార్లమెంట్, అసెంబ్లీ ఓట్ల లెక్కలపై ఆరా
- ప్రచారంలో జోరు పెంచిన నేతలు

(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి, ఎడ్ల సంజీవ్)

**జహిరాబాద్ పార్లమెంట్ బాద్‌షా ఏవరు.? 2024 ఎన్నికల్లో బాద్‌షా కోసం పోరు మొదలు అయింది. ఇప్పటికే ఇక్కడ మూడు పార్టీలకు చెందిన అభ్యర్థులను ఖరారు చేసారు. ఇలా త్రిముఖ పోరులో ఎవరికి వారే ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ నుంచి సురేష్ సేట్కార్, బిజెపి నుంచి బిబి పాటిల్; బిఆర్ఎస్ నుంచి అనిల్‌కుమార్‌ను ప్రకటించారు. ఇందులో ఎవరికి వారే ప్రచారం మొదలు పెట్టారు. 2008లో ఏర్పాడిన ఈ పార్లమెంట్‌లో 2009లో కాంగ్రెస్ నుంచి సురేష్ షట్కార్, 2014లో 2019లో బిఆర్ఎస్ నుంచి బిబి పాటిల్ గెలుపొందారు. ఇప్పుడు ఎవరికి వారే బరిలో ఉన్నారు. ఈ మూడు ఎన్నికల్లో బిఆర్ఎస్ 13,21,265, కాంగ్రెస్‌కు 11,87,812, బిజెపికి 4,09,236 ఓట్లు వచ్చాయి. బిజెపికి 2019లో 1,38,947, 2014లో బిజెపి టిడిపి కలిసి పోటీ చేస్తే 1,57,497, 2009లో బిజెపి పోటీలో లేకున్న పిఆర్‌పి పోటీలో ఉంది. పిఆర్‌పికి 1,12,792 ఓట్లు వచ్చాయి. ఈ లెక్కన ఈసారి కీలకంగా బరిలో ఉన్న మూడు పార్టీలు లెక్కలు వేసుకుంటున్నారు.**

2019లో బిఆర్ఎస్‌కు 4,34,244 ఓట్లు రాగా బిబి పాటిల్ గెలుపొం దారు. కాగా మదన్ మోహన్ (కాంగ్రెస్)కు 4,28,015, బనాల లక్ష్మారెడ్డి (బిజెపి)కి 1,38,947 ఓట్లు వచ్చాయి. బిబిపాటిల్ 6229 ఓట్ల తేదా విజయం సాధించారు. ఇక్కడ 11640 ఓట్లు నోటాకు రావడం విశేషం.

2014లో బిబి పాటిల్ (బిఆర్ఎస్)కు 5,08,661(46.46), సురేష్ షేట్కార్ (కాంగ్రెస్)కు 3,64,030 (33.25) రాగా మదన్ మోహన్ టిడిపి నుంచి పోటీ చేయగా 1,57,497 (14.39) ఓట్లు వచ్చాయి. 1,44,631 (13.21) ఓట్ల తేడాతో బిబిపాటిల్ ఘన విజయం సాధించారు. కాగా నోటాకు 11,157,(1.02) రావడం గమనర్హం.

2009లో సురేష్ షేట్కార్ (కాంగ్రెస్)కు 3,95,767 (38.90) ఓట్లు రాగా సయ్యద్ యుసుఫ్ అలీ(బిఆర్ఎస్) 3,78,360 (37.19) ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు 17,407 (1.71) మెజారిటీ వచ్చింది. బిజెపి పోటీలో లేదు. కానీ పిఆర్‌పి నుంచి మల్కాపురం శివకుమార్ పోటీ చేయగా 1,12,792 (11.09) ఓట్లు రావడం విశేషం.

### *2024 ఎవరికి కలిసి వచ్చేనో...?*

ప్రస్తుతం ఈ లెక్కల సంగతి ఏలా ఉన్న 2014, 2019 పార్లమెంట్ ఎన్నికల లెక్కలను దృష్టిలో ఉంచుకొని పావులు కదుపుతున్నారు. దీనికి తోడు 2023లో జరిగిన శాసన సభ ఎన్నికల లెక్కలను పరిగణలోకి తీసుకొని చక్రం తిప్పుతున్నారు. 2024లో గత పరిస్థితులకు

మిగతా 2లో..

## రుద్రూర్ లో ఘనంగా హెూలీ సంబరాలు

**రుద్రూర్, మార్చ్ 25 (ప్రజా జ్యోతి) :**
హెూలీ పండుగను పురస్కరించుకొని రుద్రూర్ మండల కేంద్రంలోని సోమవారం హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ హెూలీ సంబరాల్లో మాజీ సర్పంచ్ ఇందూరి చంద్రశేఖర్ దంపతులు పాల్గొని ఘనంగా హెూలీ పండుగను జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ సంబరాలు నిర్వహించుకున్నారు.



## ఘనంగా హెూలీ సంబరాలు....

**రుద్రూర్, మార్చ్ 25 (ప్రజా జ్యోతి) :**
హెూలీ పండుగను పురస్కరించుకొని రుద్రూర్ మండల కేంద్రంలో సోమవారం పదవ తరగతి (1992) బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు హెూలీ పండుగను గత 12 సంవత్సరాలుగా సాంప్రదాయ బద్ధంగా సహజమైన రంగులను వాడుతూ ఏకరూప దస్తులు ధరించి సాంప్రదాయబద్ధంగా హెూలీ పండుగను జరుపుకున్నారు. యువకులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామ ప్రజలందరూ కూడా సంప్రదాయబద్ధంగా హెూలీ పండుగను జరుపుకోవాలని, చెడు అలవాట్లను మాని గుడ్లను కొట్టే సంస్కృతిని విడనాడి, రసాయనరంగులను ఇతరత్రా చేయకుండా పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి పూర్వ విద్యార్థులు పత్తి లక్ష్మణ్, పత్తి రాము, విశ్వనాథ్ మహాజన్, కుర్లం బీమ్ రావు, మంగలి లక్ష్మణ్, తీగుళ్ల రాజా వరప్రసాద్, గెంటిల సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# బొప్పాపూర్ లో కుస్తీ పోటీలు....



**రుద్రూర్, మార్చ్ 25 (ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండల కేంద్రంలోని బొప్పాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలను ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది హెూలీ సందర్భంగా కుస్తీ పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నారోజి గంగారాం, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు పట్ల సురేష్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మెన్ బాపూజీ లింగం, మాజీ సర్పంచ్ గంగారాం, సురేందర్, సంతోష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో అన్నప్రసన్న కార్యక్రమం....



**రుద్రూర్, మార్చ్ 25 (ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో సోమవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా స్వామి వారికీ అన్నప్రసన్న కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాజేశ్వర్ అప్ప, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# జహిరా "బాద్‌షా" ఏవరో..?

(మొదటిపేజీ తరువాయి..)
పూర్తి భిన్నంగా ఉంది. త్రిముఖ వ్యూహంలో బిజెపి కీలకంగా పావులు కదుపుతుంది. మొదటి వరసలో ఉన్న బిఆర్ఎస్ చతికిల పడి మూడో స్థానానికి పడిపోయి పరిస్థితులు ఉన్నాయి. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అతితక్కువ మెజారిటీతో ఒటమి పాలైంది. బిఆర్ఎస్ నుంచి రెండుసార్లు గెలిచిన బిబిపాటిల్ ఇప్పుడు బిజెపి జండా ఎత్తుకోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతన్నాయి. బిజెపిలో చేరిన బిబి పాటిల్ ఇప్పుడు గట్టెక్కడం గగనమే అనే ప్రచారం కూడా ఊపందుకుంది. కానీ ఏ పార్టీ కార్యకర్తలు, నేతలు ఏ మేరకు పని చేస్తారూ... ఓటర్లు ఏలాంటి తీర్పు చెప్పి జహిర"బాద్‌షా"ను ఏవరిని చేస్తారో వేచి చూడాలి.

| పార్టీ | 2019 | 2014 | 2009 | మొత్తం |
|---|---|---|---|---|
| బిఆర్ఎస్ | 434244 | 508661 | 378360 | 1321265 |
| కాంగ్రెస్ | 428015 | 364030 | 395767 | 1187812 |
| బిజెపి | 138947 | 157497(టిడిపి) | 112792(పిఆర్పి) | 409236 |

## అసేంబ్లీ లెక్కలపై ఆరా...

పార్లమెంట్ లెక్కల తీరు ఇలా ఉంటే 2023లో జరిగి అంసేబ్లీ ఎన్నికలపై లెక్కలు వేస్తున్నారు. పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజక వర్గాలు ఉండగా కామారెడ్డి జిల్లాలో నాలుగు (కామారెడ్డి, ఏల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ) నియోజక వర్గాలు ఉండగా సంగారెడ్డి జిల్లాలో మూడు (నారాయణకేడ్, ఆంథోల్, జహిరాబాద్) స్థానాలు ఉన్నాయి. వీటిలో కాంగ్రెస్ – 4 (ఏల్లారెడ్డి, జుక్కల్, అందోల్, నారాయణఖేడ్), కాగా బిఅర్ఎస్ – 2 (బాన్సువాడ, జహిరాబాద్), బిజెపి – 1(కామారెడ్డి)లో గెలిచాయి. ఈ ఏడు నియోజక వర్గాలలో అయా పార్టీలకు వచ్చిన ఓట్లను పరిశీలిస్తే కాంగ్రెస్ ముందు వరసలో ఉంది. రెండో స్థానంలో బిఆర్ఎస్ ఉంది. కాంగ్రెస్‌కు 5,49,143, బిఅర్ఎస్‌కు 5,30,499, బిజెపి 1,72,766 ఓట్లు మాత్రమే వచ్చాయి. అసేంబ్లీ లెక్కలు కాంగ్రెస్, బిఅర్ఎస్ నువ్వా నేనా అన్నట్లుగా ఉన్నాయి. వీటి ఆధారంగా ఇప్పుడు ఎన్నికల రంగంలో అయా పార్టీల అభ్యర్థులు సై అంటే సై అంటు రంగంలో దిగారు. 2023 లో అసేంబ్లీ ఎన్నికల ప్రకారం బిఅర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. ఇక్కడ కూడా ఇప్పుడు కాంగ్రెస్ వర్సెస్ బిఅర్ఎస్ మద్య పోరు ఉంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి.

-- కామారెడ్డి నియోజక వర్గంలో బిజెపిలో 66,652,(34.5), కాంగ్రెస్ – 54,916,(28.47), బిఅర్ఎస్ – 59,511,(31.06) ఓట్లు వచ్చాయి.
-- ఏల్లారెడ్డిలో కాంగ్రెస్ – 86,989,(47.07), బిఆర్ఎస్ – 62,988 (34.08), బిజెపి – 27,000,(14.61) వచ్చాయి
-- జుక్కల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ – 64,489 (39.19), బిఅర్ఎస్ – 63,337 (38.49), బిజెపి – 28,437,(17.28) ఓట్లు వచ్చాయి. -- బాన్సువాడ నియోజక వర్గంలో కాంగ్రెస్ – 52,814 (32.99), బిఆర్ఎస్ – 76,278,(47.65), బిజెపి – 23,685,(14.80) ఓట్లు వచ్చాయి.
-- జహిరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ – 84,415 (40.30), బిఅర్ఎస్ – 97,205,(46.49), బిజెపి – 13,645 (6.53) ఓట్లు వచ్చాయి.
-- ఆందోల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ – 11,4147 (53.65), బిఅర్ఎస్ – 85,954 (40.4), బిజెపి – 5,524 (2.6) వచ్చాయి
-- నారాయణఖేడ్ నియోజక వర్గంలో కాంగ్రెస్ – 91,373 (47.09), బిఅర్ఎస్‌కు 84,826 (43.72), బిజెపికి 7,823 (4.03) ఓట్లు రావడం విశేషం. అసేంబ్లీ ఎన్నికలకు భిన్నంగా కొనసాగే పార్లమెంట్ ఎన్నికల్లో జహిరాబాద్‌కు "బాద్‌షా" ఎవరు అనేది వేచి చూడాలి.

| నియోజకవర్గం | కాంగ్రెస్ | బిఅర్ఎస్ | బిజెపి |
|---|---|---|---|
| కామారెడ్డి | 54,916 | 59,911 | 66,652 |
| ఏల్లారెడ్డి | 86989 | 62988 | 27000 |
| బాన్సువాడ | 52814 | 76278 | 23685 |
| జుక్కల్ | 64489 | 63337 | 28437 |
| జహిరాబాద్ | 84415 | 97205 | 13645 |
| ఆందోల్ | 114147 | 85954 | 5524 |
| నారాయణఖేడ్ | 91373 | 84826 | 7823 |

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న పంచాయతీ రాజ్ మంత్రి, ప్రభుత్వ సలహాదారు

**నిజామాబాద్, మార్చి 25(ప్రజా జ్యోతి):**
నిజామాబాద్ పట్టణంలోని ధర్మపురి కాలనీలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు పంచాయత్ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో నిజామాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదర సోదరీమణులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తమ ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూముస్లింల రిజర్వేషన్స్ తొలగించడం మోదీ తరం కాదని,తమ ప్రభుత్వం ముస్లింలకు అమలు చేస్తోన్న నాలుగు శాతం రిజర్వేషన్‌ను తొలగిస్తానంటూ హైదరాబాద్ పర్యటన సందర్భంగా అమిత్ షా చెప్పారని, అది ఆయన వల్ల కాదని అన్నారు. ముస్లింల రిజర్వేషన్‌ను తొలగించడం ప్రధాని మోదీ వల్ల గానీ, అమిత్ షా వల్ల గానీ కాదని స్పష్టం చేశారు.ముస్లింలకు నాలుగు



శాతం రిజర్వేషన్ కోసం దేశ అత్యున్నత న్యాయస్థానంలో పోరాడామని దాన్ని కాపాడే బాధ్యత కూడా తమదేనని అన్నారు. తమది సెక్యులర్ ప్రభుత్వమని, అందరినీ కలుపుకొని వెళ్తుందని వ్యాఖ్యానించారు. మతం పేరుతో విడగొట్టబోమని చెప్పారు. హిందువులు, ముస్లింలు తనకు రెండు కళ్లలాంటి వారని అన్నారు రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సామాజిక వర్గానికి విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్, కేశ వేణు, నరాల రత్నాకర్. హారున్. ఖుద్దుస్ తదితరులు పాల్గొన్నారు.